


ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



# ఆదిలాబాద్
## మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్



# ఉద్యోగ కల్పన కల సహకారం చేసుకున్న యువత

67 కంపెనీలలో 4000 వరకు ఉద్యోగ అవకాశాలు
వివిధ రంగాలలో 2100 ఉ ద్యోగాలు సాధించిన యువతీ యువకులు
7500 వరకు పాల్గొన్న నిరు ద్యోగ యువతి యువకులు
భారీగా పాల్గొన్న నిరుద్యోగ యువతీ యువకులు
చదువుకు తగ్గట్టు ఉద్యోగం
సంతోషం వ్యక్తం చేసిన వంద లాదిమంది నిరుద్యోగులు
పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయ మూర్తి ఎం ప్రభాకర్ రావు,
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్,
ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, వెడ్మా బొజ్జు పటేల్,

12



## కౌటాలలో జిల్లా కలెక్టర్
# అకస్మిక తనిఖీ

తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు పనులపై ప్రత్యక్షంగా పరిశీలన:
పదవ తరగతిలో 10 ఫలితా లపై ఉపాధ్యాయులకు స్పష్ట మైన ఆదేశాలు:
ఆరోగ్య కేంద్రంలో హాజరు రికార్డులపై పరిశీలన
జెడ్పిహెచ్ఎస్ కౌటాలలో విద్యార్థుల పఠనా సమర్ధంపై  పరీక్ష
బీసీ వసతి గృహంలో విద్యార్థుల సౌకర్యాలపై సమీక్ష
విధులలో నిర్లక్ష్యం,వహిస్తే సహించము – సిబ్బందికి కలెక్టర్ కే. హరిత  హెచ్చరిక

08



## ప్రతిష్టాత్మక ఆలయాలలో దొం గ తనాలకు పాల్పడుతున్న
# ముఠా అరెస్ట్

ఆలయాల చోరీ కేసులను చే దించిన జైనథ్ పోలీసులు
ఓకే కుటుంబానికి చెందిన ఐ దుగురు నిందితులు, దొంగలు అరెస్ట్
దొంగలలో ఇద్దరు మహిళలు, ఒక బాలుడు
ఒక గ్రాము బంగారు పుస్తె, నగ దు రూ.1000/-, రెండు కీప్యా డ్ మొబైల్ ఫోన్లు స్వాధీనం
నిందితుల పై ఐదు కేసులు నమోదు
ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవ న్

11



# సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం:అజ్మీరా శ్యామ్ నాయక్

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 10 ప్రజా జ్యోతి :** మహిళా విద్యాభివృద్ధి కోసం, అణచివేతకు గురైన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన సావిత్రిబాయి పూలే ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి ప్రదాత అని ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ అన్నారు. మంగళవారం కొమురం భీంఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని అఖిల భారతీయ మాలీ సంఘం జిల్లా కార్యాలయంలో సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి వేడుకలు జిల్లా అధ్యక్షుడు గుర్నులే మెంగాజీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అజ్మీరా శ్యామ్ నాయక్ వివిధ సంఘాల నాయకులతో కలిసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. సమాజంలో కుల వివక్ష లేకుండా సమానత్వం నెలకొనేలా ఆమె చేసిన పోరాటం ఆదర్శప్రాయమని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో



ముందుకు వచ్చి రాణించినప్పుడే ఆమె ఆశయాలు సార్థకమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ మాలీ సంఘం గౌరవ అధ్యక్షుడు కవాడే దత్తు, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రేగుంట కేశవ్‌రావు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నార్ రమేష్, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు వైరగడే మారుతి పటేల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ విశ్వనాథ్, మాలీ సంఘం నాయకులు సెండే సోమేశ్వర్, హనుమంతు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎం.డి. నిజాం, సోషల్ వర్కర్ డోంగ్రి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్చరిక బోర్డులు ఉన్నా చెత్త కుప్పలు అలాగే

**మంచిర్యాల, మార్చి 10 (ప్రజా జ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దేవాలయాలు, ప్రధాన కూడళ్ల వద్ద ప్లాస్టిక్ వినియోగం మరియు చెత్త పారవేయడాన్ని నిషేధిస్తూ మున్సిపల్ అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ, వాటి అమలు మాత్రం ప్రశ్నార్థకంగా మారిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. "ప్లాస్టిక్ మరియు చెత్త నిషేధిత ప్రదేశము. చెత్త వేసినా, ప్లాస్టిక్ అమ్మినా, వాడినా, కొన్నా రూ.500 నుంచి రూ.5000 వరకు జరిమానా విధించబడును" అని స్పష్టంగా పేర్కొన్న బోర్డులు కనిపిస్తున్నప్పటికీ, ఆ నిబంధనలు కేవలం బోర్డులకే పరిమితమయ్యాయని స్థానికులు అంటున్నారు. ప్రత్యేకంగా మంచిర్యాల రామ్‌నగర్‌లో జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ వీర హనుమాన్ భక్తాంజనేయ స్వామి దేవాలయం ప్రవేశ ద్వారం గోడకు ఆనుకుని ఉన్న ప్రదేశంలో ఈ పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది. దేవాలయం గోడ పక్కనే మున్సిపల్ అధికారులు హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసినప్పటికీ, అదే ప్రాంతంలో చెత్తాచెదారం కుప్పలు పేరుకుపోవడం భక్తులను ఆందోళనకు గురిచేస్తోంది. కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు చెత్తను ఇష్టారీతిగా పారవేయడం వల్ల దేవాలయ పరిసరాలు అస్వచ్ఛంగా మారుతున్నాయని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఈ దేవాలయానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు తరచూ దర్శనానికి వస్తున్నప్పటికీ, అక్కడ చెత్త



పారవేస్తున్న వారిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పవిత్రమైన దేవాలయ పరిసరాల్లోనే చెత్త పేరుకుపోవడం మంచిర్యాల నగర పరిశుభ్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఇటీవల మున్సిపల్ కార్పొరేషన్ "మంచిర్యాల శుభ్రత ప్రజల పరిశుభ్రత" అనే నినాదంతో డివిజన్లలోని అన్ని వార్డుల్లో విస్తృతంగా శుభ్రత కార్యక్రమాలు చేపడుతోంది. చెత్త తొలగింపు, ప్లాస్టిక్ నిషేధం, ప్రజల్లో అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అధికారులు చెబుతున్నప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో మాత్రం పరిస్థితి మారడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం మాత్రమే కాకుండా, వాటి ప్రకారం నిబంధనలను కఠినంగా అమలు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ముఖ్యంగా దేవాలయాల వద్ద చెత్త పారవేసే వారిపై జరిమానాలు విధించి కఠిన చర్యలు తీసుకుంటేనే పరిశుభ్రత సాధ్యమవుతుందని వారు అభిప్రాయపడుతున్నారు.

# రాంనగర్‌లో ఘనంగా ప్రారంభమైన హనుమాన్ మండల దీక్ష కార్యక్రమాలు

**మంచిర్యాల, 10, మార్చి,( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల పట్టణంలోని గరిమెళ్ళ రాంనగర్‌లో ఉన్న శ్రీ వీర హనుమాన్ మందిరంలో హనుమాన్ మండల దీక్ష కార్యక్రమాలను మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఆలయానికి పెద్ద



సంఖ్యలో భక్తులు, స్వాములు హాజరై భక్తిశ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల హనుమాన్ దీక్షను స్వీకరిస్తున్న స్వాములకు ఆలయ ప్రధాన పూజారి వి. వెంకట శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వాములకు దీక్ష నియమాలను తెలియజేసి, నియమనిష్టలతో దీక్షను ఆచరించాలని సూచించారు. దీక్ష స్వీకరించిన భక్తులు కాషాయ వస్త్రాలను ధరించి ఆలయంలో హనుమాన్ స్వామివారికి ప్రత్యేక అర్చనలు, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి వెంకట శర్మ మాట్లాడుతూ హనుమాన్ మండల దీక్ష సాధారణంగా 41 రోజులపాటు నియమ నిష్టలతో పాటించాల్సి ఉంటుందని తెలిపారు. దీక్షలో భాగంగా స్వాములు ప్రతిరోజూ ఉదయం స్నానం చేసి హనుమాన్ స్వామిని ధ్యానించాలి, హనుమాన్ చాలీసా, సుందరకాండ పారాయణం చేయడం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అలాగే మద్యపానం, మాంసాహారం వంటి వాటికి పూర్తిగా దూరంగా ఉండి, సాత్వికాహారం తీసుకోవాలని, బ్రహ్మచర్యాన్ని పాటించాలని వివరించారు. దీక్ష కాలంలో స్వాములు సాధ్యమైనంత వరకు పాదయాత్రలు చేస్తూ ఆలయాలను దర్శించుకోవడం, భజనలు, హరినామ స్మరణ చేయడం వంటి ఆధ్యాత్మిక కార్యకలాపాల్లో పాల్గొనడం ద్వారా భక్తి భావం పెంపొందుతుందని ఆయన తెలిపారు. మండల దీక్ష చివరి రోజున ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి దీక్ష విరమణ కార్యక్రమం జరుగుతుందని వివరించారు.



# తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో స్వచ్ఛత కార్యక్రమం

**మంచిర్యాల, 10, మార్చి, (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా మంగళవారం మంచిర్యాల పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో 5వ రోజు కార్యక్రమంగా స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. కళాశాల పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఆవరణలో ఉన్న చెత్తాచెదారాలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత దృష్ట్యా కళాశాలలోని బాత్రూములు, సానిటేషన్ ప్రాంతాలను శుభ్రపరిచారు. అలాగే ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి, అనవసరమైన చెత్తను నిర్మూలిస్తూ పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. అనుష మాట్లాడుతూ, విద్యార్థుల్లో పరిశుభ్రతపై చైతన్యం పెంచడం ప్రతి విద్యాసంస్థ బాధ్యత అని తెలిపారు. పరిశుభ్రమైన వాతావరణం ఆరోగ్యానికి ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని సూచించారు.

## సింగరేణి సీఎండీని కలిసిన బొగ్గు గని కార్మిక సంఘం నేతలు

### సీఎంబీ నిర్వహణ, కారుణ్య నియామకాలపై వినతిపత్రం

**హైదరాబాద్, 10, మార్చి, (ప్రజా జ్యోతి):** సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధా ప్రసాద్ జ్యోతి ని మంగళవారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కేతినేని సురేందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కృష్ణలు మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేట్ మెడికల్ బోర్డు (సీఎంబీ) నిర్వహణతో పాటు ఉద్యోగులకు సంబంధించిన పలు ముఖ్య అంశాలను సంఘం నాయకులు సీఎండీ దృష్టికి తీసుకువచ్చారు. ఉద్యోగుల ఆరోగ్య సామర్థ్యాన్ని (ఫిట్‌నెస్) అంచనా వేయడానికి నిర్వహించే కార్పొరేట్ మెడికల్ బోర్డు సమావేశాలు మార్చి 2025 వరకు క్రమం తప్పకుండా జరిగాయని, అనంతరం గత బోర్డుల ద్వారా హయ్యర్ సెంటర్లకు రిఫర్ చేయబడిన ఉద్యోగుల కోసం జూలై 2025లో ఒక ప్రత్యేక బోర్డు నిర్వహించారని తెలిపారు. అలాగే సిక్ రోల్స్‌లో ఉన్న ఉద్యోగుల కోసం నవంబర్ 2025లో మరో మెడికల్ బోర్డు నిర్వహించారని, ఆ తర్వాత ఇప్పటివరకు ఎటువంటి మెడికల్ బోర్డు సమావేశాలు నిర్వహించలేదని తెలిపారు. ఇంకా, మరణించిన లేదా వైద్యపరంగా అనర్హత పొందిన ఉద్యోగుల వారసులకు ఇచ్చే కారుణ్య నియామకాల ప్రక్రియ అక్టోబర్ 2025 నుండి నిలిచిపోయిందని తెలిపారు. కంపెనీ నిబంధనల ప్రకారం ఈ ప్రక్రియను తక్షణమే పునఃప్రారంభించాలని సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేలా సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు సీఎండీని కోరారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన రాపన్‌పల్లి సర్పంచ్ సహా పలువురు నాయకులు





**మంచిర్యాల, 10, మార్చి (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి సమక్షంలో మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గంలోని కోటపల్లి మండలం రాపన్‌పల్లి గ్రామానికి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాపన్‌పల్లి గ్రామ సర్పంచ్ అట్టెల ప్రభాకర్, ఉప సర్పంచ్ మారిశెట్టి రాజేష్, వార్డు సభ్యులు అట్టెల తిరుపతి, అట్టెల లక్ష్మణ్, తలండి జంపన్నలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి సర్పంచ్ ఆలూరి సంపత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూషణ్ శర్మ, పంగిడి గ్రామ సర్పంచ్ పోలంరాకేష్, కోటపల్లి మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు బోయిని నగేష్ దొర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వారు తెలిపారు.

# పిలవని పెళ్లికి వెళ్లి భోజనం చేస్తే జైలే..!

**ఫంక్షన్ హాళ్ల ముందు హెచ్చరిక బోర్డులు**

**యాజమాన్యాల కొత్త నిర్ణయం**




**మంచిర్యాల, 10, మార్చి ( ప్రజా జ్యోతి ):** పెళ్లిళ్ల సీజన్ మళ్లీ మొదలైంది. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో పెళ్లిళ్లు జోరుగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో పెళ్లిళ్లకు సంబంధించి ఒక ఆసక్తికరమైన విషయం ప్రస్తుతం సోషల్ మీడియా మరియు మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. పెళ్లిళ్ల సీజన్ వచ్చిందంటే చాలుడ కొత్త బట్టలు వేసుకుని, ఏ ఫంక్షన్ హాల్ కనిపించినా లోపలికి వెళ్లి భోజనం చేసి వెళ్లిపోయే వారి కాలం ఇక ముగిసినట్టే కనిపిస్తోంది. పిలవకుండా పెళ్లిళ్లకు వెళ్లి విందు ఆరగించే వారికి ఇకపై జైలు శిక్ష కూడా పడొచ్చని ఫంక్షన్ హాల్ యాజమాన్యాలు హెచ్చరిస్తున్నాయి. ఇటీవల ఒక ఫంక్షన్ హాల్ ముందు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. “పిలవని వారు లోపలికి ప్రవేశించి భోజనం చేస్తే భారతీయ శిక్షాస్మృతి సెక్షన్ 441 ప్రకారం కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం” అని అందులో స్పష్టంగా పేర్కొన్నారు. ఈ బోర్డు చూసి కొందరు నవ్వుకుంటుండగా, మరికొందరు మాత్రం నిజంగానే ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరికొందరు తేలిగ్గా తీసుకొని ఆధార్ చూద్దాములే అని ఈ అంశాన్ని కొట్టిపారేస్తున్నారు. మన తెలుగు సినిమాల్లో పిలవని పెళ్లిళ్లకు వెళ్లి భోజనం చేసే సన్నివేశాలు చాలానే కనిపిస్తాయి. కొందరు గ్యాంగ్‌గా వెళ్లి “మేము పెళ్లికొడుకు వాళ్లం” లేదా “పెళ్లికూతురు వాళ్లం” అంటూ విందు ఆరగించే కామెడీ సీన్లు ప్రేక్షకులను అలరిస్తుంటాయి. కానీ ఇప్పుడు అలాంటి పనులు చేస్తే నిజంగానే సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఫంక్షన్ హాల్ యాజమాన్యాలు చెబుతున్నాయి.

**చట్టం ఏం చెబుతోంది...?**

చట్టం ప్రకారం భారతీయ శిక్షాస్మృతి (ఐపీసీ ) సెక్షన్ 441 క్రిమినల్ ట్రెస్పాస్‌కు సంబంధించినది. యజమాని అనుమతి లేకుండా ప్రైవేట్ ప్రదేశంలోకి ప్రవేశించడం నేరంగా పరిగణిస్తారు. ఈ నేరానికి మూడు నెలల వరకు జైలు శిక్ష లేదా 5 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉంటుంది. పిలవని వారు పెళ్లిళ్లకు వచ్చి భోజనం చేయడం వల్ల కొన్నిసార్లు భోజనం సరిపోక పెళ్లి కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని ఫంక్షన్ హాల్ యాజమాన్యాలు చెబుతున్నాయి. ఈ సమస్యలను నివారించేందుకే ఇలాంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నామని వారు సమర్థించుకుంటున్నారు. ఇటీవల కొన్ని పెద్ద పెళ్లిళ్లలో ఇప్పటికే ఇన్విటేషన్ కార్డు మీద క్యూఆర్ కోడ్ లేదా ప్రత్యేక పాస్ చూపించిన తర్వాతే లోపలికి అనుమతించే విధానం అమలులోకి వచ్చింది. భవిష్యత్తులో సాధారణ పెళ్లిళ్లలో కూడా ఇలాంటి విధానాలు అమలయ్యే అవకాశముందని తెలుస్తోంది. కాబట్టి ఇకపై తెలియని పెళ్లిళ్లకు వెళ్లి “పెళ్లికొడుకు మా బంధువు” లేదా “పెళ్లికూతురు మా బంధువు” అంటూ లోపలికి వెళ్లే వారు ఒకసారి ఆలోచించుకోవాల్సిందే. లేదంటే తిన్న భోజనం కంటే భారీ జరిమానా చెల్లించాల్సిన పరిస్థితి రావొచ్చు.

**తస్మాత్ జాగ్రత్త సుమా..!**

## మిలియన్ మార్చ్‌కు 15 ఏళ్లు
## అమరవీరులకు గన్ పార్క్ వద్ద నివాళులు



**హైదరాబాద్, 10, మార్చి :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిన మిలియన్ మార్చ్ పోరాటానికి 15 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా హైదరాబాద్‌లోని గన్ పార్క్‌లో ఉన్న తెలంగాణ అమరవీరుల స్తూపానికి బెల్లంపల్లి పొలిటికల్ జేఏసీ మాజీ కన్వీనర్, మంచిర్యాల జిల్లా తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య మంగళవారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలి దశ ఉద్యమంలో 369 మంది విద్యార్థులు అమరులయ్యారని గుర్తుచేశారు. ఆ అమరుల స్ఫూర్తితో మలి దశ తెలంగాణ ఉద్యమం 2001లో ప్రారంభమై, ప్రొఫెసర్ కోదండరామ్ నాయకత్వంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు జరిగాయని తెలిపారు. వంటా-వార్పు, సడక్ బంద్, రైల్ రోకో, రాస్తా రోకో, సకల జనుల సమ్మె, సాగర హారం వంటి పోరాటాల ద్వారా తెలంగాణ ఉద్యమం ఉద్ధృతమైందని అన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మిలియన్ మార్చ్ పోరాటం ప్రపంచ చరిత్రలో సాంస్కృతిక విప్లవాల సరసన నిలిచే కీలక ఘట్టమన్నారు. మిలియన్ మార్చ్ సందర్భంగా అప్పటి సీమాంధ్ర ప్రభుత్వాలు ఉద్యమాన్ని అడ్డుకునేందుకు హైదరాబాద్‌లో 144 సెక్షన్ అమలు చేసి, ముళ్ల కంచెలు ఏర్పాటు చేసి, వేలాది మంది ఉద్యమ కారులను ముందస్తు అరెస్టులు చేసి జైళ్లలో పెట్టినా, ఉద్యమ కారులు వెనుకడుగు వేయలేదని తెలిపారు.

## నూతన కార్పొరేషన్లకు నిధులు కేటాయించాలి

**మంచిర్యాల జిల్లా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి**

**మంచిర్యాల, 19, మార్చి, (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీసీ కార్పొరేషన్లకు ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించాలని మంచిర్యాల జిల్లా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే బీసీలలో ఉన్న అనేక కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేసినప్పటికీ, వాటికి అవసరమైన నిధులు విడుదల చేయకపోవడం వల్ల ఆశలు పెట్టుకున్న బీసీ వర్గాలకు నిరాశే ఎదురైందని సంఘం నాయకులు తెలిపారు. కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన తర్వాత పాలక మండళ్లను కూడా నియమించడంలో ప్రభుత్వం ఆలస్యం చేస్తోందని వారు విమర్శించారు. అలాగే, కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తే ఆయా కులాల ఆర్థికాభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు వస్తాయని భావించిన బీసీ వర్గాల ఆశలు ఇప్పటివరకు నెరవేరలేదన్నారు. రెండు సంవత్సరాలు గడిచినా నూతనంగా ఏర్పాటు చేసిన కార్పొరేషన్ల పరిస్థితి “ఎక్కడ వేసిన గొంగళి అక్కడే” అన్నట్లుగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రతి కార్పొరేషన్‌కు కనీసం 2 వేల కోట్ల చొప్పున నిధులు కేటాయించి బీసీ కులాల ఆర్థికాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, కీర్తి రవి, గగ్గూరి రాజన్న, బోరింకటి చెందు, పైరాల రాములు తదితరులు పాల్గొన్నారు.



# రంజాన్ దృష్ట్యా ఈద్గాహ్‌లు, మసీదుల్లో శుభ్రత పనులు చేపట్టాలి

### రంజాన్ ఏర్పాట్లపై కలెక్టర్‌కు వినతి

**జైపూర్ మార్చి 10 ప్రజా జ్యోతి :** జైపూర్ :పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని చెన్నూర్ నియోజకవర్గ పరిధిలోని ఈద్గాహ్‌లు, మసీదులు, ఖబ్రస్తాన్‌లలో శుభ్రత, పారిశుధ్య పనులు చేపట్టాలని జైపూర్ మండలంలోని ఇందారం గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ చెన్నూర్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఇలియాజుద్దీన్ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌ను కోరారు.మంగళవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మైనింగ్ మరియు ఉపాధి కల్పన శాఖ మంత్రి, చెన్నూర్ ఎమ్మెల్యే డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహించే ఈద్గాహ్‌లు, మసీదులు, ఖబ్రస్తాన్‌లలో శుభ్రత, చెత్త తొలగింపు, పారిశుధ్య చర్యలు, తాగునీటి సౌకర్యం తదితర అవసరమైన సదుపాయాలు కల్పించాలని మహమ్మద్ ఇలియాజుద్దీన్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ఎదీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలను వెంటనే ఆదేశిస్తూ చెన్నూర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ఈద్గాహ్‌లు, మసీదులు, ఖబ్రస్తాన్‌లలో



అవసరమైన శుభ్రత, పారిశుధ్య పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించినట్లు వైస్ ప్రెసిడెంట్ తెలిపారు.రంజాన్ మాసంలో ప్రజలు ప్రశాంతంగా ప్రార్థనలు నిర్వహించుకునే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని కూడా అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. చర్యలు తీసుకోవడం వల్ల నియోజకవర్గంలోని ముస్లిం సోదరులకు ఎంతో ఉపశమనం కలుగుతుందని మహమ్మద్ ఇలియాజుద్దీన్ తెలిపారు.

# ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో ప్రజాప్రతినిధుల శిక్షణ విజయవంతం చేయాలి





**మంచిర్యాల, 10, మార్చి (ప్రజా జ్యోతి):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధుల శిక్షణను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులకు సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో సమావేశం నిర్వహించి ఈ నెల 12న నిర్వహించనున్న ప్రజా ప్రతినిధుల శిక్షణ కార్యక్రమంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12 వరకు మొత్తం 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ఈ కార్యాచరణ అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచా యతీలు, మున్సిపాలిటీల్లో పారిశుధ్యం, ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఆరోగ్యం, అరైవ్ అలైవ్, సంక్షేమం, పిల్లల భద్రత, వ్యవసాయం, విద్య, యువత, మహిళలు, పర్యావరణం తదితర రంగాల్లో ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 12న రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లా కేంద్రంలో గ్రామపంచాయతీ సర్పంచ్‌లు, మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు, మున్సిపల్ కౌన్సిలర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ శిక్షణలో భాగంగా ప్రజా పాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు విధానం, అర్హులైన ప్రజలకు వాటిని చేరవేయడంలో ప్రజా ప్రతినిధులు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం తెలంగాణ పంచాయతీరాజ్ మరియు మున్సిపల్ చట్టాలపై కూడా సంక్షిప్తంగా వివరించాలని సూచించారు. మాస్టర్ ట్రైనర్ల సహాయంతో సులభంగా అర్థమయ్యే విధంగా శిక్షణ నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణకు సంబంధించి జిల్లాలో శాఖల వారీగా ప్రణాళిక సిద్ధం చేశామని, పారిశుధ్య కార్యక్రమాలు ప్రారంభించడంతో పాటు ఈ-ఆఫీస్ ద్వారా పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్ జరుగుతోందన్నారు. త్రాగునీటి సమస్యలు ఉన్న చోట్ల వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అమృత్ పథకం పనులను త్వరగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, ఇందిరమ్మ ఇండ్లు దశల వారీగా త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాస్తే...పది లో పది పక్క

### ప్రముఖ సైకాలజిస్ట్ ప్రకాష్ బాణావత్

జన్నారం,మార్చ్10(ప్రజాజ్యోతి) ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాస్తే పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 10 జిపిఏ సాధించడం పక్కా అని ప్రముఖ సైకాలజిస్ట్ ప్రకాష్ బాణావత్ విద్యార్తులకు సూచించారు. జన్నారం మండల కేంద్రంలోని పిఆర్టియు భవన్ లో మంగళవారం రోజున బాలుర ఆశ్రమ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమం ఏర్పాటు చేసి పరీక్షలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సైకాలాజిస్ట్ ప్రకాష్ బాణావత్ మాట్లాడుతూ పరీక్షలు దగ్గరికి వస్తున్న కొలది పిల్లల్లో ఒత్తిడి,భయం పెరిగి ఆందోళన చెందుతారు. పరీక్షల భయాన్ని దూరం చేసుకోవాలంటే దృఢమైన సంకల్పం, ఆత్మవిశ్వాసంతో ఉండి ఎలాంటి భయాందోళనలకు గురి కావద్దని అన్నారు. పరీక్షలకు వెళ్లే రోజు ఉదయాన్నే నిద్ర లేచి చదువుకొని తేలికపాటి అల్పాహారం తీసుకుని 40 నిమిషాలు ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకునే విధంగా ప్రణాళిక తయారు చేసుకుంటే అద్భుతమైన విజయాలు సాధిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిరాజి మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# చదువే మనిషికి జీవం కావాలి

**జైపూర్, మార్చి 10: ప్రజా జ్యోతి :** జైపూర్ మండలంలోని టేకుమట్ల గ్రామంలో పీఎం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు తల్లిదండ్రుల కోసం నిర్వహించిన అవగాహన కార్యక్రమం ఆసక్తికరంగా సాగింది.చదువు బడి తల్లిదండ్రులు పరీక్షలు అనే అంశంపై మంగళవారం నిర్వహించిన సమావేశంలో రాష్ట్రపతి అంతర్జాతీయ అవార్డు గ్రహీత గుండేటి యోగేశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ప్రేరేపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యంతో చదువుకుంటేనే మంచి ఫలితాలు సాధించగలరని అన్నారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో భయపడకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించారు. చదువును సులభంగా అర్థం చేసుకునే పద్ధతులు, జ్ఞాపకశక్తి పెంచుకునే చిట్కాలను వివరించారు. పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న పరిశుభ్రత వారోత్సవాల భాగంగా తడి, పొడి చెత్తను వేరు చేసే విధానాన్ని విద్యార్థులకు ప్రదర్శించారు. ఆటలు, పాటల ద్వారా విద్యార్థులతో మమేకమై వారిలో ఉన్న సంకోచాన్ని తొలగించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రకృతి మిత్ర ఉత్పత్తుల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు బదులుగా బట్ట సంచులను వినియోగించాలని సూచిస్తూ వాటిని విద్యార్థులకు అందించారు. కార్యక్రమం ముగింపులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు గుండేటి యోగేశ్వర్‌ను శాలువా, పుష్పగుచ్ఛం, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎన్.జ్యోతి, ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ కే.స్రవంతి, ఐటీ నిపుణులు ఎం.శరత్ చంద్, ఉపాధ్యాయులు పి.వేణుమాధవ్, ఎస్.కె.షహీనా, ఎస్.అపర్ణ, ఇ.ప్రమీల, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# యువతకు ఆధునిక నైపుణ్యాలు  కార్మిక సంక్షేమం ప్రభుత్వ ప్రాధాన్యం

**బడ్జెట్ సమావేశంలో మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి**



**మంచిర్యాల , 10, మార్చి (ప్రజాజ్యోతి ):** రాష్ట్రంలో యువతకు ఆధునిక పరిశ్రమలకు అనుగుణమైన నైపుణ్యాలను అందించడం, కార్మికుల సంక్షేమాన్ని మరింత బలోపేతం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన సచివాలయంలోని ఆయన ఛాంబర్‌లో మంగళవారం నిర్వహించిన బడ్జెట్ ప్రిపరేటరీ సమావేశానికి మంత్రి హాజరై కార్మిక, ఈఎస్ఐ, ఉపాధిశిక్షణ శాఖలకు సంబంధించిన బడ్జెట్ అవసరాలను వివరించారు. సంబంధిత శాఖల పనితీరును మరింత బలోపేతం చేయడానికి అవసరమైన నిధులను కేటాయించాలని ఆయన కోరారు. కార్మిక శాఖ కార్మికుల సంక్షేమం కోసం సమర్థవంతంగా పనిచేస్తోందని మంత్రి తెలిపారు. కొత్త యుగ సాంకేతిక పరిజ్ఞానాలకు అనుగుణంగా యువతకు నైపుణ్యాలు అందించడం ఉపాధిశిక్షణ శాఖకు అత్యంత ప్రాధాన్యతగా ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ల (ఏ టీ సి ) ద్వారా యువతకు ఆధునిక పరిశ్రమలకు అవసరమైన కొత్త కోర్సులను ప్రవేశపెడుతున్నామని తెలిపారు. అదేవిధంగా విదేశీ ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు వ టీ సి లో భాషా శిక్షణ కోర్సులను కూడా ప్రారంభిస్తున్నామని మంత్రి వెల్లడించారు. భవిష్యత్తులో విదేశీ నియామకాల విషయంలో ఈ కార్యక్రమాలు గేమ్ చేంజర్‌గా మారనున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈఎస్ఐ శాఖకు సంబంధించి కార్మికులకు (ఇన్స్యూరెడ్ పర్సన్స్ ) సమయానుకూలంగా, నాణ్యమైన వైద్య సేవలు మరియు మందులు అందించడం ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, కార్మిక శాఖ కమిషనర్ పామెలా సత్పతి, ఉపాధి మరియు శిక్షణ శాఖ డైరెక్టర్ మిస్ కాంతి వెస్లీ, టీజీఎండీసీ డైరెక్టర్ భావేష్ మిశ్రా, గనుల శాఖ కార్యదర్శి ఎన్. శ్రీధర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# పార్లమెంట్‌లో ప్రతిపక్ష గొంతును అణిచివేస్తున్న బీజేపీ: ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**మంచిర్యాల, 10 మార్చి (ప్రజా జ్యోతి):** పార్లమెంట్ ప్రజల సమస్యలను చర్చించే వేదికగా ఉండాలని, అక్కడ ప్రతి ప్రజా ప్రతినిధికి స్వేచ్ఛగా మాట్లాడే అవకాశం కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అ న్నారు. ప్రస్తుతం పార్లమెంట్‌లో ప్రతిపక్ష సభ్యులకు మాట్లాడే అవకాశం ఇవ్వకుండా బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని గౌరవించడం ప్రతి ప్రభుత్వ బాధ్యత అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 95, 96 ప్రకారం లోక్‌సభలో డిప్యూటీ స్పీకర్ తప్పనిసరిగా ఉండాలని స్పష్టంగా ఉన్నప్పటికీ, బీజేపీ ప్రభుత్వం ఇప్పటివరకు డిప్యూటీ స్పీకర్‌ను నియమించకపోవడం రాజ్యాంగాన్ని అవమానించే చర్యగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ అభిప్రాయపడ్డారు. దీంతో పాటు ఇది దళితులు, బలహీన వర్గాల హక్కులను నిర్లక్ష్యం చేస్తున్నట్టే అవుతుందని ఆయన తెలిపారు. దేశంలో కోట్లాది మంది ప్రజలు ప్రతిపక్ష పార్టీలను ఎన్నుకుని పార్లమెంట్‌కు పంపించినప్పటికీ, వారి గొంతును వినిపించకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. గత రెండు సంవత్సరాలుగా స్పీకర్ ఓం బిర్లా ప్రతిపక్ష సభ్యులను పలుమార్లు అడ్డుకోవడం సరైంది కాదని ఆయన విమర్శించారు. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జాతీయ భద్రత, ఇతర ముఖ్యమైన అంశాలపై మాట్లాడే సమయంలో కూడా మైక్ కట్ చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అన్నారు. బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్‌ను ఒక పార్టీ సభలా మార్చే ప్రయత్నం చేస్తోందని, ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని ఎంపీ పేర్కొన్నారు. డాక్టర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగ విలువలను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని, దేశ ప్రయోజనాలకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై పార్లమెంట్‌లో స్వేచ్ఛగా చర్చ జరగాలని ఆయన డిమాండ్ చేశారు.

# జిల్లాస్థాయి బెస్ట్ ఉమెన్ ఎంప్లాయ్ అవార్డు అందుకున్న త్రిసంధ్య.

**జన్నారం,మార్చ్10(ప్రజాజ్యోతి):** జన్నారం మండలం పొనకల్ వ్యవసాయ విస్తరణ అధికారిని మల్యాల త్రిసంధ్య జిల్లా స్థాయిలో బెస్ట్ ఉమెన్ ఎంప్లాయ్ అవార్డు అందుకున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మంగళవారం రోజున మంచిర్యాల జిల్లా కేంద్రంలో సమగ్ర, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ మరియు జిల్లా వ్యవసాయ అధికారిని సురేఖ ల చేతుల మీదుగా పొనకల్ వ్యవసాయ విస్తరణ అధికారిని జిల్లాస్థాయి బెస్ట్ ఉమెన్ ఎంప్లాయ్ అవార్డు అందుకున్నారు. ఉద్యోగరీత్యా ఆమె రైతులకు చేసిన పలు సేవలకు గాను మరియు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి రైతులను చైతన్య పరిచినందుకుగాను ఈ అవార్డు అందజేశారు. జిల్లాస్థాయి బెస్ట్ ఉమెన్ ఎంప్లాయ్ అవార్డు అందుకున్న పొనకల్ ఏఈఓ మల్యాల త్రిసంధ్య ను పలువురు అభినందించారు





# గ్రామాల్లో పారిశుధ్యం పై డిపిఓ దృష్టి

**జైపూర్ మార్చి 10 ప్రజా జ్యోతి :** జైపూర్ మండలంలోని గ్రామ పంచాయతీలను జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. 99 రోజుల ప్రజా పాలన  ప్రగతి ప్రణాళికలో భాగంగా ఇందారం, రామారావుపేట, టేకుమట్ల గ్రామ పంచాయతీలను సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు. గ్రామాల్లో రోడ్లు, డ్రైన్లు శుభ్రంగా ఉంచాలని, అవసరమైన చోట్ల బ్లీచింగ్ పౌడర్ చల్లాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. తడి చెత్త, పొడి చెత్తను ఇంటి వద్దనే వేరు చేయాలని, గ్రామాల్లో ఎక్కడా ప్లాస్టిక్ వ్యర్థాలు ఉండకుండా చూడాలని ఆదేశించారు. డ్రై వేస్ట్‌ను విక్రయించి గ్రామ పంచాయతీకి ఆదాయం సమకూర్చేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాల్లో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి ప్రతి డ్రెయిన్ చివర కమ్యూనిటీ సోక్‌పిట్ నిర్మించాలని సూచించారు. బృహత్ పల్లె ప్రకృతి వనాలు, స్మశాన వాటికలను పరిశుభ్రంగా ఉంచాలని, తడి చెత్తతో వర్మీ కంపోస్టు తయారుచేసి గ్రామ పంచాయతీలకు ఆదాయం వచ్చేలా చూడాలని తెలిపారు. ఇంటి పన్ను వసూళ్లు శాతం వందకు చేరేలా సకాలంలో వసూలు చేయాలని ఆదేశించారు.

# మహిళా విద్యకు మార్గదర్శి సావిత్రిబాయి పూలే సేవలు మరవలేనివి

**ఆసిఫాబాద్ టౌన్ 10 ప్రజా జ్యోతి :** వాంకిడి మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ పేర్కొన్నారు వాంకిడి, మార్చి 10: మహిళా విద్యకు పునాది వేసిన మహానీయురాలు సావిత్రిబాయ్  పూలే  చేసిన సేవలు భారత దేశ చరిత్రలో ఎప్పటికీ మరవలేనివని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ అన్నారు. మంగళవారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో సావిత్రిబాయ్  పూలే  129వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ బాలికల విద్య కోసం సావిత్రిబాయి పూలే ఎన్నో కష్టాలు ఎదుర్కొంటూ పోరాటాలు చేశారని తెలిపారు. ఆమె చేసిన నిరంతర పోరాట ఫలితంగానే నేడు భారతదేశంలో బాలికలకు విద్యాభ్యాసానికి విస్తృత అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా ఆర్గనైజర్ వినేష్ ఉప్రే, అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, ఉపాధ్యక్షులు దుర్గం సునీల్ కుమార్, శ్యామ్ రావు దొండుజి దుర్గే, కార్యదర్శి ఉప్రే రోషన్, కుల పెద్దలు శ్యామ్ రావు లహుజీ దర్గే, రాజేశ్వర్ ఉప్రే, ఉపాసకులు విఠల్, రమేష్, వేంకటి, ప్రశాంత్, దత్తు దుర్గే, బల్వంత్, భీమ్ రావు, రామ బాయి మహిళా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ సమాజ్ ఆధ్వర్యంలో మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లకు ఘన సన్మానం

**మంచిర్యాల, 10, మార్చి (ప్రజా జ్యోతి):** ఇటీవల మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపొందిన నూతన మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ చల్ల రమ్యతో పాటు బీసీ వర్గానికి చెందిన కార్పొరేటర్లకు బీసీ సమాజ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మంచిర్యాల జిల్లా కేంద్రం మంచిర్యాలలోని మున్సిపల్ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి బీసీ టైమ్స్ అధ్యక్షులు సంగం సూర్యారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బీసీ సమాజ్ అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సంగం సూర్యారావు మాట్లాడుతూ, బీసీ వర్గాలకు అందవలసిన అనేక సంక్షేమ పథకాలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలు సామాజికంగా మాత్రమే కాకుండా రాజకీయంగా కూడా ఇంకా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ సమాజం ఐక్యంగా ఉంటేనే తమ హక్కులు, అవకాశాలను సాధించుకోవచ్చన్నారు. మేయర్ ధర్ని మధుకర్ మాట్లాడుతూ బీసీ సమాజం ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. బీసీలకు తాను అన్ని రకాల అండదండలు అందిస్తానని తెలిపారు. ప్రతి ఒక్కరూ విద్య, రాజకీయాలు, ఉద్యోగాలు తదితర అన్ని రంగాల్లో ఉన్నత స్థాయికి



ఎదగడానికి కృషి చేయాలని సూచించారు. సభలో పలువురు నాయకులు మాట్లాడుతూ, బీసీ వర్గాల ఐక్యతతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని అన్నారు. రాజకీయ, సామాజిక రంగాల్లో బీసీలకు తగిన ప్రాధాన్యం రావాలంటే బీసీ సమాజ్ బలోపేతం కావాలని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా బీసీ సమాజ్ సంస్థను జిల్లా స్థాయిలో మరింత బలోపేతం చేయాలని నాయకులు నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ గాజుల ముఖేష్ గౌడ్ , సీనియర్ అడ్వకేట్ కర్రె లచ్చన్న, మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మంచిర్యాల జిల్లా బాధ్యులు డాక్టర్ ఎగ్గన శ్రీనివాస్, బీసీ నాయకులు సిద్ధి రమేష్, సీనియర్ బీసీ నాయకులు నీలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, జిల్లా నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు మరియు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బీసీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు

# కవిత అరెస్టును ఖండిస్తూ కలెక్టర్‌ను కలిసిన జాగృతి నాయకులు

**జైపూర్ మార్చి 10: ప్రజా జ్యోతి :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అరెస్టును నిరసిస్తూ జాగృతి నాయకులు మంగళవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్ల గ్రామంలో పేదల ఇళ్ల కూల్చివేతకు సంబంధించిన బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన కవితను పోలీసులు అరెస్టు చేసి నిర్బంధించడం ప్రజాస్వామ్య విరుద్ధమని వారు పేర్కొన్నారు.ఎన్నో సంవత్సరాలుగా నివాసం ఉంటున్న పేదల ఇళ్లను హైడ్రా పేరుతో కూల్చివేయడం సరైంది కాదని జాగృతి నాయకులు అన్నారు. ప్రభుత్వం రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుని, ముఖ్యంగా పేద మధ్యతరగతి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోందని ఆరోపించారు. పెట్టుబడిదారులు, వ్యాపారస్తులు చెరువుల బఫర్ జోన్‌లను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టినా వాటిపై చర్యలు తీసుకోకుండా, సాధారణ ప్రజలపైనే కఠిన చర్యలు తీసుకోవడం అన్యాయమని తెలిపారు.పేదల పక్షాన



పోరాడుతున్న కవితను అడ్డుకొని అరెస్టులు కొనసాగించడం సరికాదని, వెంటనే ఇలాంటి చర్యలను నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా యూత్ అధ్యక్షుడు మేడి రాజశేఖర్,ఆడ్లకొండ రవిగౌడ్,సోదరి సురేష్,పెద్దపల్లి వెంకటేశ్వర్లు,చిప్పకుర్తి సంపత్,శ్రీను,పాగిరి సంపత్,కామెర శ్రీను,చింటూ సంతోష్,కొత్తపల్లి వెంకటేష్,సత్యం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు చేరిన 'ఒబెసిటీ ముక్త్ భారత్' యాత్ర

**వాంకిడిలో మిషన్ హెల్తీ భారత్ అవగాహన కార్యక్రమం**

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 10 ప్రజా జ్యోతి :** దేశవ్యాప్తంగా స్థూలకాయం నివారణపై అవగాహన కల్పించే లక్ష్యంతో వీఱంంఱశీఅ ఎమ్ముశ్రీష్ఠ్రఎ దీష్మ్ఘుతీష్ ఆధ్వర్యంలో తాప్సి ఉపాధ్యాయ్ చేపట్టిన "ఒబెసిటీ ముక్త్ భారత్" యాత్ర తెలంగాణకు చేరుకుంది. బుల్లెట్ బైక్‌పై ఆమె ఇప్పటికే 15 రాష్ట్రాల మీదుగా సుమారు 16 వేల కిలోమీటర్లు ప్రయాణించారు. ఈ సందర్భంగా వాంకిడిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు విద్యార్థులతో సమావేశమై ఫిట్‌నెస్, సమతుల ఆహారం, ఆరోగ్యకరమైన అలవాట్లపై అవగాహన కల్పించారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులు "ఆరోగ్యకరమైన భారత్" కోసం ప్రతిజ్ఞ చేశారు.మహారాష్ట్ర నుంచి తెలంగాణలోకి వచ్చిన తాప్సికి బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎలగతి సుచిత్, రామగిరి విశాల్, మండోకర్ వికాస్ తదితరులు పాల్గొన్నారు.



# పదో తరగతి వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 10 ప్రజా జ్యోతి :**



ఈనెల 14 నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి వార్షిక పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆసిఫాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ డీఈఓ, అదనపు కలెక్టర్ డేవిడ్ తెలిపారు. పరీక్షలు మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 6,949 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానుండగా, వారికి సౌకర్యవంతంగా పరీక్షలు నిర్వహించేందుకు 38 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు 38 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 38 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు నియమించడంతో పాటు సుమారు 500 మంది ఇన్విజిలేటర్లను విధుల్లో నియమించినట్లు వెల్లడించారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా జిల్లా విద్యాశాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లు కూడా చేపట్టినట్లు తెలిపారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల పెండింగ్ బిల్లులు చెల్లించాలి



**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 10 ప్రజా జ్యోతి :** జిల్లాలోని అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ఐద్వా (అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం) జిల్లా సహాయ కార్యదర్శి నంది పద్మ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కే . హరిత కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా తాగునీరు, విద్యుత్, ఫ్యాన్లు, లైట్లు, గదుల మరమ్మతులు, మరుగుదొడ్లు, పారిశుధ్య పనులు చేపట్టారని తెలిపారు. అధికారులు బిల్లులు చెల్లిస్తామని చెప్పడంతో మహిళా సంఘాలు అప్పులు చేసి పనులు పూర్తి చేశాయని పేర్కొన్నారు. సంవత్సరం గడిచినా ఇప్పటికీ బిల్లులు చెల్లించకపోవడం వల్ల మహిళా సంఘాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని, లేకపోతే ఐద్వా ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్‌హెచ్‌జీ మహిళా సంఘాల సభ్యులు మాయ, విజయ, సునీత, కౌసల్య, జానకి, సమీర, రమ తదితరులు పాల్గొన్నారు.

# బైక్‌ఆటో ఢీ.. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన ఎమ్మెల్సీ

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 10 ప్రజా జ్యోతి :** కౌటాల రహదారిలో వెంకటరావుపేట రైస్‌మిల్ సమీపంలో బైక్ మరియు ఆటో ప్రమాదవశాత్తు ఢీకొని పలువురు గాయపడ్డారు. అదే సమయంలో కౌటాల పర్యటనకు వెళ్తున్న ఎమ్మెల్సీ దండే విట్టల్ ప్రమాదాన్ని గమనించి వెంటనే స్పందించారు. క్షతగాత్రులను తన సిబ్బందితో కలిసి సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందేలా చర్యలు తీసుకున్నారు. అక్కడి వైద్యులతో మాట్లాడి గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. బాధితులకు తగిన చికిత్స అందించాలని వైద్యులను ఎమ్మెల్సీ సూచించారు.



# పాడి రైతులకు 'గాలికుంటు' రక్షణ

**దండేపల్లి, మార్చి 10(ప్రజాజ్యోతి):** పాడి రైతులు తమ ఆర్థికాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. మంగళవారం దండేపల్లి మండలం రాజంపేటలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా మందులు, టీకాలను సరఫరా చేస్తోందని, గత ఏడాది జిల్లాలో 100 శాతం టీకాలు వేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశామని గుర్తుచేశారు. లైవ్‌స్టాక్ పథకం కింద ప్రభుత్వం 50 శాతం రాయితీ అందిస్తోందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**పాఠశాలలు, వసతి గృహాల తనిఖీ**

అనంతరం కలెక్టర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. ద్వారక గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఎస్టీ వసతి గృహ పనులను పరిశీలించి, పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. వార్షిక పరీక్షల సమయం కావడంతో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు.



**క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పరిశీలన**

'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా వెల్గనూరు, రెబ్బెనపల్లి గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణను తనిఖీ చేశారు. నర్సరీల్లో మొక్కల సంరక్షణపై దృష్టి పెట్టాలని, పల్లె దవాఖానాల్లో మందుల నిల్వలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎండలు పెరుగుతున్న దృష్ట్యా వడదెబ్బపై ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్యులకు సూచించారు.

**గూడెం ఆలయ అభివృద్ధిపై నివేదిక**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గూడెం సత్యనారాయణ స్వామి ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి, పార్కింగ్ సౌకర్యాలు, పర్యాటక రంగ విస్తరణకు అవసరమైన భూములను పరిశీలించి సమగ్ర నివేదిక అందించాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. ఈ పర్యటనలో పశువైద్య శాఖ అధికారి యాకుబ్ రెడ్డి, ఎంపీడీఓ ప్రసాద్, తహసీల్దార్ రోహిత్ దేశ్ పాండే తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నిర్లక్ష్యంతో ఆర్ఎఫ్‌సీఎల్ రామగుండం సంస్థ దెబ్బతింటోంది

**పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**

**మంచిర్యాల, 10, మార్చి, (ప్రజాజ్యోతి):** పెద్దపల్లి నియోజకవర్గంలోని రామగుండం ఆర్ఎఫ్‌సీఎల్ సంస్థను సరైన నిర్వహణ లేకుండా నడుపుతున్నారని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సంస్థలో జరుగుతున్న మిస్ మేనేజ్మెంట్, నిర్లక్ష్యంపై కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డా కు పలుమార్లు లేఖలు రాసినట్లు తెలిపారు. వ్యక్తిగతంగా కూడా కలిసి సమస్యలను వివరించినప్పటికీ సరైన స్పందన రాలేదన్నారు. ప్రస్తుతం ఆర్ఎఫ్‌సీఎల్ రామగుండం సంస్థలో ఉత్పత్తి సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించుకోవడం లేదని, కేవలం సుమారు 70 శాతం మాత్రమే ప్రొడక్షన్ కొనసాగుతోందని, సంస్థ హెడ్ ఆఫీస్ ప్రస్తుతం ఢిల్లీలో ఉండటం వల్ల ఇక్కడి సమస్యలపై తగిన శ్రద్ధ ఉండడం లేదని, అందువల్ల హెడ్ ఆఫీస్‌ను హైదరాబాద్‌కు మార్చాలని పలుమార్లు లేఖలు, విజ్ఞప్తులు చేసినట్లు తెలిపారు. అయితే కేంద్ర ప్రభుత్వం దీనిపై సానుకూలంగా స్పందించలేదని, హెడ్ ఆఫీస్‌ను మార్చే అవకాశం లేదని అధికారికంగా లేఖ ద్వారా తెలియజేసినట్లు తెలిపారు . ఈ నిర్ణయం వల్ల సంస్థ నిర్వహణపై మరింత ప్రభావం పడుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. గతంలో మూతపడిన ఆర్ఎఫ్‌సీఎల్ సంస్థను తిరిగి ప్రారంభించేందుకు మాజీ కేంద్ర మంత్రి జి. వెంకటస్వామి (కాకా) అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ తో చర్చలు జరిపి కృషి చేశారని గుర్తు చేశారు. అనంతరం వివేక్ వెంకటస్వామి ఎంపీగా ఉన్న సమయంలో కూడా ఎంతో శ్రమించి సంస్థను మళ్లీ ప్రొడక్షన్‌లోకి తీసుకువచ్చారని తెలిపారు. ఈ సంస్థ ద్వారా అనేక మంది స్థానిక యువతకు ఉపాధి లభించిందని చెప్పారు.



రామగుండం ఆర్ఎఫ్‌సీఎల్ ద్వారా తెలంగాణకు యూరియా సరఫరా జరగడంతో పాటు దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా ఎరువులు పంపిణీ అయ్యే విధంగా వ్యవస్థ పనిచేసిందని వివరించారు. అయితే ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వంలో యూరియా నిర్వహణలో గందరగోళం నెలకొన్నదని, సరైన విధంగా దిగుమతులు చేయకపోవడం, ఉన్న ఉత్పత్తి సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ పరిస్థితి తెలంగాణ రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తోందని, దీనిపై నిరసన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు.

# రైస్ మిల్లు యజమానుల అరెస్టు

**జన్నారం,మార్చ్10(ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కలమడుగు గ్రామానికి చెందిన యాదగిరి లక్ష్మీ కల్యాణి, యాదగిరి స్వదేశీ రావును మంగళవారం అరెస్టు చేసినట్లుగా లక్షెట్టిపేట సిఐ రమణమూర్తి తెలిపారు.కలమడుగు గ్రామంలోని లక్ష్మీనరసింహ మోడ్రన్ రైస్ మిల్లు ను నడుపుతున్న వీళ్ళిద్దరూ 2022, 2023, 2024 సంవత్సరాలకు గాను 8 కోట్ల విలువైన ధాన్యం ప్రభుత్వానికి అందజేయాల్సి ఉన్నది, అట్టి సొమ్మును ప్రభుత్వానికి చెల్లించనందున ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సివిల్ సప్లై మేనేజర్ శ్రీకళ పోలీసుల సహకారంతో కలమడుగు వెళ్లి పంచనామా నిర్వహించి వాళ్ళిద్దరిని అరెస్టు చేసినట్లుగా సీఐ తెలిపారు.

## లేబర్ కోడ్స్ రద్దు చేయాలి కార్మిక సంఘాల డిమాండ్



**రామకృష్ణాపూర్,మార్చి 10 (ప్రజా జ్యోతి):** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్‌సీసీడబ్ల్యూయూ, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ సివిల్ కార్యాలయం వద్ద పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డి. బ్రహ్మానందం మాట్లాడుతూ లేబర్ కోడ్స్ అమలుతో కార్మికుల హక్కులు దెబ్బతింటాయని అన్నారు.మార్చి 16న మంచిర్యాల కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గజ్జి మల్లేష్, నడిగోట శంకర్, రామస్వామి, ముత్యాల వెంకటేష్, అప్పారావు, నాగరాజు శంకర్, రాణి, నరసమ్మ, లక్ష్మి, ఉమా తదితరులు పాల్గొన్నారు.

## కెరమెరి మండలంలో సీనియర్ సీఆర్పీల శిక్షణ

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 10 ప్రజా జ్యోతి :** మహిళా దినోత్సవం సందర్భంగా సీనియర్ సిఆర్పీలకు శాలువాలతో సన్మానం ఆసిఫాబాద్ జిల్లా మహిళా సమైక్యలో సీనియర్ సిఆర్పీల శిక్షణ విజయవంతంగా నిర్వహించబడింది. ఓరుగల్లు మహా సమైక్య నుండి వచ్చిన సీనియర్ సిఆర్పీలు మండల సమైక్య పదాధికారులు, వివో ఓబీలకు సబ్ కమిటీల శిక్షణపై అవగాహన కల్పించారు. అధికారులు ఐదు రకాల సబ్ కమిటీల ఏర్పాటు చేసి, గ్రామ సంఘాల్లో అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించనున్నట్లు తెలిపారు. ప్రతి మహిళా సంఘం పేదరికం నుంచి అభివృద్ధి చెందేందుకు సభ్యత్వం పొందాలి అని సూచించారు. మహిళా దినోత్సవ సందర్భంగా సీనియర్ సిఆర్పీలకు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు టేకం రాధ, కార్యదర్శి తీర్థ, కోశాధికారి లక్ష్మి, ఈసీ సభ్యులు ఏపీఎం ముక్తేశ్వర్, సిసిలు, సీనియర్ సిఆర్పీలు ఎస్ కవిత, ఎమ్ డి నజీమా పాల్గొన్నారు.

## గాలి కుంటు వ్యాధి రహితంగా పశువులు: గ్రామంలో ప్రత్యేక శిబిరం

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 10 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ మండలం లోని అంకుశాపూర్ గ్రామంలో పశువులను గాలి కుంటు వ్యాధి నుంచి రక్షించేందుకు ఉచిత టీకాల శిబిరం ఏర్పాటు చేయబడింది. ఈ శిబిరాన్ని జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ సురేష్ కుమార్ మరియు గ్రామ సర్పంచ్ టేకం గంగారాం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా పశు వైద్య అధికారి, పశువుల ఆరోగ్యం రైతుల ఆర్థికాభివృద్ధికి కీలకమని, కాబట్టి సమయానికి టీకాలు చేయించడం అత్యంత అవసరమని తెలిపారు. శిబిరంలో గ్రామంలోని పశుపాలకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ పశువులను టీకా చేయించుకున్నారు.



# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి మందమర్రి అభివృద్ధికి భరోసా....



**మందమర్రి, మార్చి 10 (ప్రజాజ్యోతి ):** పవిత్ర రంజాన్ మాస సందర్భంగా మందమర్రిలో జరిగిన ఇఫ్తార్ విందులో చెన్నూర్ ఎమ్మెల్యే, కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేసిన ఆయన, రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ సిద్ధాంతాలకు కట్టుబడి అన్ని వర్గాల సంక్షేమానికి నిబద్ధతతో పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. ముస్లిం సోదరులు ఎప్పుడూ కాంగ్రెస్‌కు మద్దతుగా నిలుస్తారని, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని వివరించారు. ప్రత్యేకంగా మందమర్రిలో షాదీఖానా నిర్మాణం, ఖబరస్తాన్ గోడ నిర్మాణం వంటి సమస్యలను పరిష్కరించామని తెలిపారు. త్వరలో రూ.50 లక్షల వ్యయంతో ఆధునిక షాదీఖానా నిర్మాణం చేపడతామని ప్రకటించారు. చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధి పై మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి 99 రోజుల ప్రత్యేక కార్యక్రమం చేపట్టామని, తాగునీటి సమస్యపై గత ప్రభుత్వ మిషన్ భగీరథ పథకం విఫలమైందని విమర్శించారు. ప్రస్తుతం నియోజకవర్గంలో 300 బోరుబావుల మంజూరీతో పనులు ప్రారంభమ య్యాయని తెలిపారు. అమృత్ పథకం కింద చెన్నూర్ నియోజకవర్గానికి రూ.100 కోట్లు మంజూరైనట్లు వెల్లడించారు. ఇందులో మందమర్రికి రూ.30 కోట్లు, క్యాతనపల్లికి రూ.40 కోట్లు, చెన్నూర్‌కు రూ.30 కోట్లు కేటాయించామని, ఆరు నెలల్లో పనులు పూర్తవుతాయని, అప్పటివరకు వాటర్ ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. మందమర్రి పట్టణ అభివృద్ధికి రూ.18 కోట్లతో రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టామని, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఏజెన్సీ ప్రాంతాల్లో అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని, జాబితా సమర్పిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మండల రెవెన్యూ అధికారి పి. సతీష్ కుమార్,ముస్లిం సమాజ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# లింబరావుగూడలో పూలే దంపతుల 129వ వర్ధంతి కార్యక్రమం



**టఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 10 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని లింబరావుగూడ గ్రామంలో మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు గురునులే నారాయణ, అఖిల భారతీయ మాజీ మహా సంఘం జిల్లా అధ్యక్షులు మంగాజీ, సుధాకర్ హాజరయ్యారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, గ్రామ పటేళ్లు, వివిధ సంఘాల నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే సమాజంలోని అణగారిన వర్గాల అభివృద్ధి, మహిళా విద్యా ప్రాచుర్యంలో చేసిన విశేష సేవలను స్మరించుకున్నారు. వారి ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# కౌటాలలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**మార్చ్10,సిర్పూర్ (టి): నియోజక వర్గం. ప్రజా జ్యోతి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజకవర్గంలోని కౌటాల మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి, పనితీరును పరిశీలించారు. ముందుగా మండలంలోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడి సిబ్బంది హాజరు పట్టికలు, రికార్డులను పరిశీలించి ప్రజలకు అందించే సేవలు సక్రమంగా ఉండాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు.అదేవిధంగా బి.సి.వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థు లకు అందుతున్న సౌకర్యాలు, ఆహార నాణ్యత తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.జడ్పీఎస్ఎస్ కౌటాల పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ కే. హరిత విద్యార్థులతో మాట్లాడి వారి పఠనా సామర్థ్యాన్ని పరిశీలించారు.పదవ తరగతి విద్యార్థులు ఈ విద్యా సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.అనంతరం తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణ ప్రదేశాన్ని సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. నిర్మాణ పనులు నాణ్యతతో, పూర్తి చేసేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



# విశారదన్ మహారాజ్ అరెస్ట్‌పై ఆగ్రహం



**రామకృష్ణాపూర్,మార్చి 10 (ప్రజా జ్యోతి):** వెలుగుమట్ల భూదాన్ భూముల నిర్వాసితుల కోసం నిరవధిక నిరాహార దీక్ష చేపట్టిన ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడు, బిసి ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డా. విశారదన్ మహారాజ్ ను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారని జిల్లా నాయకులు నందిపాటి రాజు, మాదాసు రాజు ఖండించారు. ఆయనను ఎక్కడ ఉంచారో వెంటనే వెల్లడించి బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# బిఎస్పీ ఆధ్వర్యంలో సావిత్రి భాయ్ పూలేకు నివాళి

**మంచిర్యాలరూరల్ మార్చి 10(ప్రజాజ్యోతి):** బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో బెల్లంపల్లి నియోజకవర్గంలో మహనీయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఘననివాళి అర్పించారు.ఈ కార్యక్రమం మంచిర్యాల జిల్లా ఇన్‌చార్జి దాగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా నాయకులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. మహిళల విద్యాభివృద్ధి, సామాజిక సమానత్వం కోసం ఆమె చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కాదాసి రవీందర్,జిల్లా ఇన్‌చార్జి నాగుల కిరణ్ బాబు,జిల్లా అధ్యక్షులు ముల్కాల రాజేంద్ర ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు బోయినపల్లి సంతోష్ కుమార్,ఈసీ మెంబర్స్ శెట్టి ప్రవళిక,మరియు మతిన్ ఖాన్, డాక్టర్ గాజుల శంకర్, గోలేటి నారాయణ,మహిళా నాయకురాలు ముల్కల లక్ష్మీకార్లు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల అరెస్టు కక్షపూరిత చర్య: రాజా రమేష్

**రామకృష్ణాపూర్,మార్చి 10 (ప్రజా జ్యోతి):** ఛైర్మెన్,వైస్ చైర్మెన్ ఎన్నికల నేపథ్యంలో నమోదైన కేసుల్లో అరెస్టయిన బీఆర్ఎస్ నాయకులు మంగళవారం బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు రాజా రమేష్ మాట్లాడుతూ తమపై అక్రమంగా కేసులు బనాయించి జైలుకు పంపడం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమని విమర్శించారు.22 సీట్లలో కేవలం 7 సీట్లు మాత్రమే గెలిచిన కాంగ్రెస్ కక్షపూరిత చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. బీఆర్ఎస్ కౌన్సిలర్లను బెదిరించి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు మూడు వారాల్లో చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికలు జరుగనున్నాయని, తమ వద్ద 14 మంది కౌన్సిలర్ల బలం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి





**జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చ్ 9 ,( ప్రజాజ్యోతి ):** ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వారు స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను అదనపు కలెక్టర్లకు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, "ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని ప్రతిష్టంగా అమలుపరచాలని పేర్కొన్నారు. త్వరలోనే పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అవ్వనున్నందున, మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ విద్యా సంస్థలకు వెళ్లి, విద్యార్థులతో మాట్లాడి వారికి సూచనలు చేయాలని తెలిపారు. ఈప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలి.

**బోథ్, మార్చి 10 (ప్రజా జ్యోతి):** బోథ్ పట్టణ కేంద్రం లోని మార్కెట్ యార్డ్ లో బోథ్ గ్రామ సర్పంచ్ అన్నపూర్ణ మహేందర్ ఆధ్వర్యం లో ఏ ఆర్ కే ,అదిలాబాద్ వారి సహకారం తో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరం ను బోథ్ నియోజ వర్గ ఇంచార్జీ ఆడే గజేందర్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలి అని ఆరోగ్యమే మహా బలం అన్నారు మరియు ఇలాంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం చాలా అభినందనీయం అని పేద,మధ్యతరగతి వారు జిల్లా కేంద్రం కి వెళ్ళి పెద్ద పెద్ద ఖర్చు పెట్టుకొనే స్తోమత లేదని ఇలా ఉచిత మెగా వైద్య శిబిరాలు ఉపయోగ పడుతుంది అని తెలిపారు అలాగే ఇలా ఎవరికి అయినా పేద,మధ్యతరగతి కుటుంబాలు కి మెరుగైన వైద్య కోసం నేను ఎల్లపుడు సహకారం అందిస్తా అని తెలిపారు ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం లో ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి గారి సహకారం తో లక్షల ాాజ చెక్కులు మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు ఇస్తున్నాం అని తెలిపారు ప్రతి పేద,మధ్య తరగతి వారికి వైద్యం కొరకు నేను ఎప్పుడూ అందుబాటులో ఉంటా అని తెలిపారు అలాగే ఇంత పెద్ద మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు బోథ్ గ్రామ సర్పంచ్ అన్నపూర్ణ మహేందర్ కి మరియు ఏ ఆర్ కే వైద్య బృందం కి ప్రత్యేక



ధన్యవాదాలు తెలిపారు ఇలాంటి వైద్య శిబిరాలు ఇంకా నిర్వహించి పేద,మధ్య తరగతి వారికి సహాయం అందించాలి అని కోరారు ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ అన్నపూర్ణ మహేందర్ మరియు ఏ ఆర్ కే ఆసుపత్రి వైద్యులు సిబ్బంది స్థానిక కాంగ్రెస్ నాయకులుఉప సర్పంచ్ సన్నీ రెడ్డి,బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్ నాయకులు నరసింహ దాస్, చెట్లఉమేష్, నాగేందర్ అబ్రార్ రహీముద్దీన్, సాకిర్, అచ్యుతనందరెడ్డి, వినయ్ రెడ్డి ,ఉమేష్,యూసఫ్,తదితరులు పాల్గొన్నారు..

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని దిగ్విజయంగా కొనసాగించాలి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చ్ 10 ,( ప్రజాజ్యోతి ):** ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు ప్రజల వద్దకు మరింత మెరుగ్గా చేరవేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని దిగ్విజయంగా కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో సిఎస్, హైదరాబాదు నుంచి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ విసిలో భాగంగా జూమ్ కాల్ ద్వారా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని మరింత పకడ్బందీగా కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులు విజయవంతంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఇదే కార్యక్రమంలో భాగంగా పంచాయతీరాజ్, మున్సిపల్ చట్టాలపై ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఇందుకు సంబంధించి, అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ విసిలో అదనపు కలెక్టర్ లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార, సిపిఓ జీవరత్నం, డిపివో శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్మీడియట్ పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలి

**మార్చ్ 10, సిర్పూర్ (టి): నియోజకవర్గం. ప్రజా జ్యోతి :** ఇంటర్మీడియట్ పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కే. హరిత అన్నారు. మంగళవారం కౌటాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోఏర్పాటు చేసిన పరిక్ష కేంద్ద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష తీరును పరిశీలించి ఎంత మంది విద్యార్థులు పరీక్షల కు గైర్హాజరయ్యారని చీఫ్ సూప రిండేంట్ని అడిగి తెలుసుకున్నా రు. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కే.హరిత మాట్లాడు తూ... ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండ ప్రశాంతంగా పరీక్షలు జరిగేల చర్యలు తీసుకోవాలన్నారు. ఎండ తీవ్రతల దృష్ట్యా పరీక్ష కేంద్రం వద్ద త్రాగు నీరు, ఓ, ఆర్, ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు.ఈ కార్యక్రమంలో చీఫ్ సుపరిండెంట్లు, ఇన్విజి లేటర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

# చట్టం పోలీస్ కేసుల పట్ల అవగాహన కల్పించిన : సీఐ అజయ్ కుమార్

**ఖానాపూర్ మార్చి 10 (ప్రజా జ్యోతి ) :** ఇటీవల గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజా ప్రతినిధులుగా ఎంపికైన ఉప సర్పంచ్లు.వార్డు సభ్యులకు శిక్షణ తరగతులను ఖానాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గత రెండు రోజులుగా ఎంపీడీవో రమాకాంత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు అయితే చట్టం పోలీస్ కేసుల పట్ల అవగాహనను ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్ వివరించారు గ్రామపంచాయతీ చట్టం తోపాటు నిధుల్లో అవకతవకాలు ప్రజలతో అమర్యాదగా ప్రవర్తించడం వల్ల చెలరేగే పోలీస్ కేసులను ఎలా నివారించుకోవాలో గ్రామ ఉపసర్పంచ్ లకు వార్డు సభ్యులకు క్లుప్తంగా వివరించారు గ్రామ అభివృద్ధి సమయం లో వివిధ డ్రైనేజీలు తో పాటు నూతన గృహ ఇతరత్రా ప్రహరి గోడ కంచె తదితర కట్టడాల పట్ల కట్టడాలు వార్డు ప్రజలకు ఇబ్బంది కలక్కుండా గృహ నిర్మాణాలు పక్క గృహానికి ఆటంక పరచకుండా అతిక్రమించిన వారి వచ్చే కేసులు నివారించేందుకు మొదట గ్రామాల్లో పారదర్శకంగా చర్చించుకుని పోలీసుల వరకు రాణించకుండా బాధ్యత ప్రజా ప్రతినిధులుగా వార్డు సభ్యులకు గ్రామ ఉపసర్పంచ్ లపై ఉందని, అలాగే అనవసర విషయాల పట్ల ఆవేశాలకు లోనై పరస్పరగా దాడులు చేసుకోవడం కొట్టుకోవడం తిట్టుకోవడం లాంటి సమస్యని కూడా సాధ్యమైనంతవరకు చట్టాన్ని అతిక్రమించకుండా పరిష్కరించుకోవాలని తప్పనిసరి అయితే చట్టపర చర్యలకు కేసు వేస్తే తాము సిద్ధంగా ఉన్నామని సీఐ అజయ్ కుమార్ తెలిపారు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమాకాంత్ పంచాయతీ అధికారి రత్నాకర్ రావు తోపాటు మండలంలోని ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు పాల్గొన్నారు



## ప్రజల్లో ప్రకృతి వైపరీత్యాలు ఎదుర్కొనేలా అవగాహన పెంపొందించాలి

**నేరడిగొండ, మార్చి 10:(ప్రజాజ్యోతి ):** నేరడిగొండ మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో మంగళవారం పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొమ్మిదో తరగతి విద్యార్థులు తమ సీనియర్ విద్యార్థులకు ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. పాఠశాల ఆవరణను రంగురంగుల తోరణాలు, బెలూన్లతో అలంకరించి కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రిన్సిపాల్ లావుడ్య పద్మ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పరీక్షల సమయంలో ఆందోళన చెందకుండా ప్రణాళికాబద్ధంగా చదువుకుని ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. ఈ సందర్భంగా తొమ్మిదో తరగతి విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు సభికులను అలరించాయి. పదవ తరగతి విద్యార్థులు పాఠశాలలో



గడిపిన తమ అనుభవాలను గుర్తు చేసుకుంటూ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులకు భవిష్యత్ లక్ష్యాలపై మార్గనిర్దేశం చేశారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాలకు పటిష్ట ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చ్ 10 ,( ప్రజాజ్యోతి ):** రానున్న గోదావరి నది పుష్కరాలకు సంబంధించి జిల్లాలో ఏర్పాట్లపై భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్ సంబంధిత అధికారులతో మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, గోదావరి పుష్కరాలకు పటిష్ట ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. పుణ్య స్నానాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఇప్పటినుంచి పటిష్ట ప్రణాళికలతో చర్యలు తీసుకోవాలని వివరించారు. వివిధ శాఖల అధికారులతో వారి ఆధ్వర్యంలో చేపట్టబోయే పనుల గురించి దిశా నిర్దేశం



చేశారు. ఈ సమావేశంలో డిపిఓ శ్రీనివాస్, డిఎంహెచ్వో రాజేందర్, వివిధ శాఖల ఇంజనీరింగ్ విభాగాల అధికారులు , ఇతర అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## నూతన వధువుకు ఆర్థిక సాయం అందజేత

**గాదిగూడ ఫిబ్రవరి, 10( ప్రజా జ్యోతి ):** అదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం బొడ్డి గూడ అలీగూడ గ్రామానికి చెందిన దుర్వ చంద్రభాన్ కుమార్తె ధ్రువ జంగు భాయి నూతన వధువుకు అలిగూడ సర్పంచ్ పర్చకి రేణుక-హనుమం తురావు, గ్రామస్తులు, పటేల్ ఆధ్వర్యంలో 12000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు . ఆర్థిక సహాయానికి చేయూత ఇచ్చిన వారిలో గ్రామ పటేల్ ధ్రువ



గోవింద్ రావు , సర్పంచ్ ఆడ చిత్రు, భీంరావ్, దేవరీ అక్బర్షవ్, తెలంగారావ్ ఉన్నారు. వధువు కుటుంబ సభ్యులు సర్పంచ్, పటేల్, గ్రామస్తులకు అభినందనలు తెలిపారు.

## ఉపాధి హామీ పథకంలో అక్రమాలు
## పని చేయకున్నా చేసినట్టు ఉపాధి
## పనుల దుర్వినియోగం

**లక్ష్మణ్ చందా,మార్చ్ 10(ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలంలో ఉపాధి హామీ పథకం అధికారుల కనుసన్నల్లోనే దుర్వినియోగం అవుతోంది. పేదల సంక్షేమం కోసం కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 2006 సం.లో ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకం లో నిధుల దుర్వినియోగం అపాలని ప్రభుత్వం శత విధాలా ప్రయత్నిస్తోంది.అందులో భాగంగా ఇటీవల ఆన్లైన్ ఫోటో విధానం ప్రవేశపెట్టింది దీంతో దుర్వినియోగానికి అలవాటుపడ్డ క్షేత్ర స్థాయిలోని సిబ్బంది కూలీలను ఉదయం పని ప్రదేశంలో ఆన్లైన్ లో ఫోటో తీసుకుని ఇంటికి పంపి మధ్యాహ్నం తర్వాత మరోమారు గ్రూప్ ఫోటో తీసుకుని పనులు చేయించకుండా కూలీల సహకారంతో బహిరంగా దుర్వినియోగంచేస్తూ ఎలా ఆపగలరని ప్రభుత్వానికి సవాల్ విసురుతున్నారు. కొన్ని గ్రామాల్లో తట్ట, గడ్డపార కూడా లేకుండా కేవలం ఫోటో దిగి వస్తున్నారు . దీనితో పేదల కోసం మాత్రమే ప్రవేశ పెట్టిన ఈ పథకంలో పెద్దలు దూరి దుర్వినియోగం చేస్తుండడంతో ఈ పథకం కొనసాగడం ప్రశ్నర్ధకంగా మారింది. మండలంలోని తిర్ పల్లి గ్రామంలో కూలిలు ఉపాధి హామీ పథకానికి న్యాయం జరిగేలా కష్టపడి పనులు నిర్వహించడం గమనార్హం. నిరుపేద కూలీల కోసం ప్రవేశపెట్టిన ఈ పథకంలో పెద్దలు చేస్తున్న దుర్వినియోగం అపి పేదలకు న్యాయం చేయాలని కూలిలు కోరుతున్నారు. సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని నిరుపేద కూలీలు కోరుతున్నారు.





## రంజాన్ సందర్భంగా ముస్లిం నిరుపేదలకు “ఓకే ఆర్“ ఫౌండేషన్ తరపున సరుకుల పంపిణీ

**ఖానాపూర్ మార్చ్ 10 (ప్రజా జ్యోతి )** ఖానాపూర్ పట్టణంలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ముస్లిం నిరుపేద కుటుంబాలకు ఒకే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ మంగళవారం చేసారు ఫౌండేషన్ అధ్యక్షులు వద్దేపల్లి కృష్ణంరాజు నివాసంలో జరిగింది ఇందులో పలు పేద కుటుంబాలకు చెందినవారికి సుమారు10,వెల 500 రూపాయలు విలువ గల బియ్యం, పప్పు దినుసులు నూనె ఇతర నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. రంజాన్ మాసంలో నిరుపేదలకు సహాయం చేయడం ఎంతో సంతోషంగా ఉందని, సమాజంలో సేవా భావాన్ని పెంపొందించడం తమ ప్రధాన లక్ష్యమని ఓ కే ఆర్ ఫౌండేషన్ సభ్యులు తెలిపారు.

## తాను చదువుకున్న కళాశాల పరిసరాలను కలియతిరిగి సౌకర్యాలు మెరుగుపరుస్తామన్న పూర్వ విద్యార్థి ప్రస్తుత ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ వెల్లడి



**ఖానాపూర్ మార్చ్ 10( ప్రజా జ్యోతి ):** తాను చదువుకున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో మంగళవారం కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఖానాపూర్ శాసనసభ్యులు నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెడమ బొజ్జు పటేల్ కళాశాల మొత్తం కలియ తిరుగుతూ అన్ని గదులతో పాటు ల్యాబ్ సైన్స్ పరీక్షించారు కళాశాలలోని పలు పరిసరాల్లో విద్యుత్తు కనెక్షన్ వైర్లు వేలాడడం విద్యార్థులు స్టాఫ్ ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు వసతులను లెక్చరులతో ఆరా తీసి సౌకర్యాలు మెరుగుపరుస్తామని వెల్లడించారు తాను చదివిన రోజుల్లోని తీపి జ్ఞాపకాలను లెక్చరులతో అక్కడున్న విద్యార్థులతో పంచుకున్నారు ఈ కళాశాలలో చదివి ప్రజా ప్రతినిధిగా ఎన్నుకోబడి ఈ సమస్యని పరిష్కరించే బాధ్యత తనకు రావడం అదృష్టంగా భావిస్తున్నానని బొజ్జుపటేల్ “ప్రజా జ్యోతి“తో అన్నారు

## నిర్మల్ పోలీస్ మి పోలీస్



**ఖానాపూర్ మార్చ్ 10( ప్రజా జ్యోతి ):** ప్రతి సోమవారం జిల్లాలోని పలు మండల గ్రామాల వారీగా ప్రజా ఫిర్యాదుల్ని స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అభిలాష అభినవ్తో పాటు జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల సైతం ప్రజా సమస్యల్ని అర్జీల రూపంలో స్వీకరించి ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తున్నది జిల్లా ప్రజలకు విదితమే అయితే సోమవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో ప్రతి బుధవారం భైంసా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అందుబాటులో ఉండి ఆ ప్రాంత ప్రజా ఫిర్యాదుల్ని స్వీకరించడం జరుగుతుంది ఈ అవకాశాన్ని నేడు జరిగే ప్రజా ఫిర్యాదులకార్యక్రమాన్ని భైంసా ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని ఎస్పిపిఆర్ఓ ప్రకటనలో తెలిపారు

# ప్రతిష్టాత్మక ఆలయాలలో దొంగ తనాలకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 10, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లాలోని ప్రతి ష్టాత్మక ఆలయాలలో దొంగత నాలకు పాల్పడుతున్న ముఠా ను అరెస్టు చేసినట్లు ఆదిలా బాద్ డిఎస్పీ యల్.జీవన్ రెడ్డి తెలిపారు. గత జనవరి నెల 30 న రాత్రి సమయంలో జైన థ్ దేవాలయంలో చోరీ ఘటన జరిగింది. ఈ ఘటనపై జైనథ్ పోలీస్ స్టేషన్‌లో క్రైం నం.57/ 2026 ఖ/వఘ 331(5), 305 దీహీ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జై నథ్ ఎస్.ఐ పి. గౌతమ్ తన సిబ్బందితో కలిసి దీపాయి గూడ ఎక్స్ రోడ్ వద్ద వాహ నాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఐదుగురు వ్యక్తు లు అనుమానాస్పదంగా తిరు గుతూ కనిపించారు. వారిని ఆపి విచారించగా పారి పోవ దానికి ప్రయత్నించగా వెంటనే అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితులు జై నథ్, బేళా ఆదిలాబాద్ రూర ల్ పోలీస్ స్టేషన్ ల పరిధిలో జరిగిన మొత్తం 5 చోరీ కేసు ల్లో పాల్పడ్డట్లు ఒప్పుకున్నా రు.



**దొంగతనాలు జరిగిన ఆలయాలు**

జైనథ్ లక్ష్మీనారాయణ ఆల యంలో చోరీ, క్రై ం నం. 24/ 2026 యు/సెక్షన్ 331(5), 305 బిఎన్ ఎస్ పి.ఎస్ జైనథ్ రూ. 1500/- చోరీ

ఆడ గ్రామంలో శివాలయంలో జరిగిన చోరీ, క్రైం నం. 252/ 2025 యు/సెక్షన్ 331(5), 305 బిఎన్ ఎస్ పి.ఎస్ జైనథ్ రూ. 9000/- చోరీ.

సిర్సన్న హనుమాన్ ఆలయం లో జరిగిన చోరీ, క్రైం నం. 35/2026 యు/సెక్షన్ 331 (5), 305 బిఎన్ ఎస్ పి. ఎ స్ బేళా రూ. 4000/- చోరీ కోటిలింగాల ఆలయం, కుంభ జరి గ్రామం, క్రైం నం. 76/ 20 26 ఖ/వఘ 331(5), 305 బిఎన్ ఎస్ పి.ఎస్ ఆదిలా బాద్ రూరల్ రూ. 1000/- చోరీ. సదల్పూర్ బైరందేవ్ ఆలయం లో చోరీ, క్రైం నం. 62/2026 యు/సెక్షన్ 331 (5), 305 బిఎన్ ఎస్ పి.ఎస్ బేళా రూ. 500/- చోరీ

**నిందితుల వివరాలు**

కొడాపా సురేందర్ వా/ శీ భీం రావు, వయస్సు 23 సంవత్స రాలు, నివాసం: డౌనా గ్రామం, సాత్నాల మండలం. కొడప అంజలి ఏ అయ్యుబాయిఔ/శీ సురేందర్, వయస్సు 19 సంవత్సరాలు, నివాసం: డౌ నా గ్రామం, సాత్నాల మండ లం. సిడామ్ మారూ ఏ మా రుతి వా/శీ లేతు, వయస్సు 43 సంవత్సరాలు, నివాసం: జున్నపాని గ్రామం, సత్నాల మండలం. సిడామ్ జాడు బాయి ఔ/శీ మారుతి, వయ స్సు 41 సంవత్సరాలు, నివా సం: జున్నపాని గ్రామం, సా త్నాల మండలం. ఒక సిసిఎల్ ( ఒక బాల నేరస్థుడు). నింది తులందరూ ఒకే కుటుంబానికి చెందినవారు కాగా, అందులో ఒకరు బాల నేరస్థుడు, ఇద్దరు మహిళలు ఉన్నారని తెల ప డం జరిగింది. నిందితుల వద్ద నుండి దొంగలించిన సొత్తుతో కొనుగోలు చేసిన ఒక గ్రాము బంగారు పుస్తె, నగదు రూ.1000/- మరియు రెండు కీప్యాడ్ మొబైల్ ఫోన్లు స్వా ధీనం చేసుకున్నారు. ఈ ఆప రేషన్‌లో జైనాథ్ సీఐ జి. శ్రావ ణ్, ఎస్.ఐ పి. గౌతమ్, బేల ఎస్ఐ ఎల్ ప్రవీణ్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ప్రస్తు తం నిందితులను అదుపులో కి తీసుకుని మరింత దర్యాప్తు కొనసాగు తున్నట్లు డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో కృషి చేసిన సిబ్బందిని జిల్లా అఖిల్ మహా జన్ ప్రత్యేకంగా అభినందించారని తెలిపారు. ఈ కేసును సీసీటీవీ కెమెరాల ఆధారంగా చేయించడం జరి గిందని, ప్రజలందరూ సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేసే విధంగా ముందుకు రావాలని ఆదిలాబాద్ డిఎస్పి పునిచ్చారు.

# ఆదిలాబాద్ ఎమ్మెల్యే చిల్లర రాజకీయాలు మానుకోవాలి

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 10, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయ ల్ శంకర్ చిల్లర రాజకీయాలు మానుకోవాలని ఆదిలాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ భర్త మాజీ కౌన్సిలర్ బండారి సతీ ష్ హితవు పలికారు. మంగళ వారం జరిగిన మున్సిపల్ కౌ న్సిల్ సమావేశంలో ఎక్స్ అఫీ షియో సభ్యునిగా గౌరవంగా పక్కకు కూర్చోవాల్సింది పో యి సుదీర్ఘ ప్రసంగంతో పాలక వర్గ సమావేశాన్ని వృధా చేశా రని తన పార్టీ కౌన్సిలర్లతో స మావేశం సజావుగా సాగకుం డా రభస సృష్టించేలా చేశారని ఆరోపించారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నవేళ కొత్తగా ఎన్నికైన మహిళా చైర్ పర్సన్ కు సహకారమందించాల్సింది పోయి అనవసర రాద్ధాంతం జరిగేలా చేశారని విమర్శించా రు. ఇందుకు ముందే తన పా ర్టీ కౌన్సిలర్లతో ఇంటివద్ద తగి న కార్యాచరణ రూపొందించు కున్నారన్నారు. ఒక ఎమ్మెల్యే గా నియోజకవర్గానికి ఏం చే శావో చెప్పాలన్నారు. ఆది లా బాద్ పట్టణం లో మీరు అనే క కబ్జాలకు పాల్పడింది వాస్త వం కాదా అన్నారు. మీరు వేల కోట్లు ఎలా సంపాదించా రో చెప్పాలన్నారు. ఒక మహి ళా చైర్ పర్సన్ కొత్తగా తొలి సమావేశానికి హాజరైతే సహ కరించాల్సింది పోయి అవహే ళనగా మాట్లాడటం తగదన్నా రు. అది మీ విజ్ఞతకే వదిలేస్తు న్నానన్నారు. ఆదిలాబాద్ మ హిళలు మీకు తగిన బుద్ధి చె బుతారన్నారు.





## పాలన ప్రగతి ప్రణాళిక పై సర్పంచులతో సమావేశం

**లక్ష్మణ చాంద, మార్చ్ 10 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాల యంలో మంగళవారం రోజు పాలన ప్రగతి ప్రణాళిక 99వ రోజుల ప్రణాళికపై సర్పంచ్ లతో ఎంపీడీవో రాధా రాథోడ్ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో సర్పంచులతో మాట్లాడుతు ప్రభుత్వం నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం గ్రామాల్లో పారిశుద్ధ పనులు, తాగునీటి సమస్య, శిథిలావస్థలో ఉన్న భవనాలను కూల్చివేయుటకు జాబితాను ఉంచు కోవాలని సర్పంచులకు సూచించారు. అలాగే అంగన్వాడీ భవనాలు ప్రభుత్వ పాఠశాలలకు రోడ్డు మరమ్మతులను గుర్తించి నివేదిక అందించాలని దాన్ని ఉన్నతాధికారులకు పంపిస్తామని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలో ని అన్ని గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# ఇచ్చోడ ఎక్సైజ్ సీఐ ని వెంట నే అరెస్ట్ చేయాలి

**విలేకరుల సమావేశంలో బా ధితుడి ఆవేదన**

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 10, (ప్రజా జ్యోతి):** ప్రజలను, కిరాణా వ్యాపారస్తు లను భయభ్రాంతులకు గురి చేస్తూ డబ్బులు వసూలు చే స్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న ఇచ్చోడ ఎక్సైజ్ సీఐ పై వెంటనే తగు చర్యలు తీసు కోవాలని, దీంతో పాటు సిఐ అరెస్టు చేయాలని నేరడిగొండ మండల కేంద్రానికి చెందిన బా ధితుడు ముక్కా శ్రీనివాస్ జి ల్లా అధికార యంత్రాంగానికి వి జ్ఞప్తి చేశారు. సదరు ఇచ్చోడ ఎక్సైజ్ సీఐ చేస్తున్న అరాచకా లు, భయభ్రాంతులకు గురి చే స్తూ పెడుతున్న ఇబ్బందులతో భరించ లేక పోతున్నామని అన్నారు. మంగళవారం ఆది లాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన వాపోయారు. గత 45 సంవ త్సరాల నుంచి కిరాణా దుకా ణం నడుపుకుంటూ జీవిస్తు న్న తన వద్దకు 2025 డిసెం బర్ 15న తాను, కిరాణా షా పు వద్ద ముగ్గురు కస్టమర్లు ఉండగా ఎక్సైజ్ శాఖ ఇచ్చోడ సర్కిల్ ఇన్స్పెక్టర్ జుల్ఫికర్ అహమ్మద్ ఒక కానిస్టేబుల్, డ్రైవర్ కలిసి తనిఖీ పేరిట నా దుకాణంకు వచ్చి తినే బెల్లా న్ని స్వాధీనం చేసుకుని, ఇద్ద రు కస్టమర్లను దుకాణం నుం చి వెళ్ళిపొమ్మని బెదిరించి, ఒక కస్టమర్ ను దుకాణం గో దాంకు తీసుకువెళ్లి, దాడి చేసి ఇంకా బెల్లం ఎక్కడ ఉందని, చెప్పాలంటూ బెదిరింపులకు పాల్పడ్డారన్నారు. నేను కిరా ణా సామాను కోసం వచ్చాన ని చెప్పినా కూడా వినకుండా ఆయనపై దాడి చేస్తూ రూపా యలు 28 వేల విలువ గల వి10 కేజీల యాలుకులు, రపాయలు ఏడు వేల విలువ గల పది కేజీల బాదం పలుకు లు, అదేవిధంగా డ్రైవర్ కాని స్టేబుల్ కు ఇంటి కోసం సరుకు లు అని ఐదువేల రూపాయల కిరాణా సామాను నాలుగు క వర్లలో నింపుకొని వెళ్లారని తె లిపారు.అంతే కాకుండా తా హసిల్దార్ వద్ద బైండోవర్ చేస్తే రూపాయలు రెండు లక్షల పై నే అవుతుందని,తాను50 వే లకే చేస్తానని చెప్పి, ఈనెల 5వ తేదీన రూపాయలు 50 వేల చాలాన కట్టడం జరిగింద న్నారు.ఇవే కాకుండా ఆయన కు సొంతానికి మరో 50 వేల రూపాయలు ఇవ్వడం జరిగిం దని, గత మూడు రోజుల నుంచి తన వాట్సాప్ కాల్ ద్వారా, తన సిబ్బంది ఫోన్ ద్వారా మరో 50 వేలు ఇవ్వా లని,ఈ విషయాన్ని ఎవరికైనా చెబితే నేరడిగొండ మండలం లో ఏ లిక్కర్ కేసు, ఏ గంజా యి కేసు నమోదైన నీ పైన కూ డా కేసు నమోదు చేసి, నిన్ను జైలుకు పంపిస్తానని వేధింపు లకు గురి చేయడంతో వారి నెంబర్ ను బ్లాక్ లో పెట్టడం జరిగిందన్నారు. ఆ రోజు నుం చి నేటి వరకు భయంతో నా దుకాణంను మూసివేసి ఉం చుతున్నానని తెలియజేశారు. ఇంతటి ఇబ్బందులకు గురి చేస్తున్న క్రమంలో ఈ విషయం పై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ల కు ప్రజా ఫిర్యాదుల విభాగం ద్వారా సీఐపై ఫిర్యాదు చేసిన, ఇప్పటికి మూడు నెలలు కావ స్తున్న ఎలాంటి చర్యలు తీసు కోలేదని అన్నారు. ఇప్పటి కై నా సదరు ఇచ్చోడ ఎక్సైజ్ సీ ఐ జుల్ఫికర్ అహ్మద్ పై చర్య లు తీసుకొని ఆయనను అరె స్టు చేసి, నాతోపాటు నాలాం టి బాధితులకు న్యాయం చే యాలని విజ్ఞప్తి చేశారు.

# ఉద్యోగ కల్పన కల సహకారం చేసుకున్న యువత



**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 10, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లాలోని నిరు ద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించ డం లక్ష్యంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్ దూర దృష్టితో జి ల్లా అభివృద్ధికి తోడ్పడుతూ దాదాపు నాలుగువేల ఉద్యో గాల కల్పనకు జిల్లా పోలీసు ల ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో దా దాపు ఆదిలాబాద్, హైదరా బాద్, నిజామాబాద్, కరీంనగ ర్, వరంగల్ జిల్లాలలోని 67 కంపెనీలు పాల్గొని యువతీ, యువకులకు ఉద్యోగాలను కల్పించారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి ఆదిలాబాద్ జి ల్లాకు చెందిన 7500 యువత పాల్గొని జాబ్ మేళా కార్యక్ర మాన్ని విజయవంతం చేశా రు. ఈ కార్యక్రమంలో ము ఖ్యంగా ఐటీ కంపెనీల నుండి ఉద్యోగ అవకాశాలు, హెల్త్ కేర్, బ్యాంకింగ్, ఆటోమొబైల్, నర్సింగ్, మార్కెటింగ్, డ్రైవిం గ్, సెక్యూరిటీ, టెక్నికల్, ఫా ర్మ, హెచ్ఆర్, ఎయిర్ పోర్ట్ ల లో 13 -40 వేల రూపాయలు జీతం వచ్చే ఉద్యోగాలను యువత సాధించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎక్కడ ఉద్యోగం వచ్చినా యువత చేజార్చుకోవద్దని, వచ్చిన ఉద్యోగాన్ని చక్కగా నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగాలని, యువత భవిష్య త్తును దృష్టిలో ఉంచుకొని మె దలాలని తెలిపారు. చదువు కు తగ్గ ఉద్యోగం వచ్చిన వా రు ముఖ్యంగా అంచెలంచెలు గా ఎదిగే అవకాశాలు ఉంటా యని తెలిపారు. ఉమ్మడి ఆది లాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతీ, యువ కు లు పాల్గొని సుమారుగా 210 0 ఉద్యోగాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ఎటు వంటి బ్రోకర్లు లేకుండా మధ్య వర్తులు లేకుండా ఉద్యోగం సా ధించడంతో చాలా సంతోషం, ఆనందకరమని, ఉద్యోగం సా ధించిన యువతి యువకులు తమ కృతజ్ఞతలు జిల్లా పోలీ సు శాఖకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి కే ప్ర భాకర్ రావు, ఎమ్మెల్యేలు పా యల్ శంకర్, వెడ్మబొజ్జు పటే ల్, ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మాట్, అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, ఎఎస్పి లు పి మౌనిక, రుత్విక్ సాయి కొట్టే, డిఎస్పీలు ఎల్ జీవన్ రెడ్డి, క మతం ఇంద్ర వర్ధన్, పోతారం శ్రీనివాస్, శిక్షణ ఐపిఎస్ రా హుల్ కాంత్, ముఖ్యంగా జా బ్ ఏజెన్సీ నిర్వాహకులు పు ల్లూరి చందర్, స్కిల్ ట్రైనర్ ర ఘు రామరాజు, 67 కంపెనీల ప్రతినిధులు, సిబ్బంది, ప్రజ లు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.





# సోనాలకు రోడ్డు మంజూరు

**మంత్రి కోమటిరెడ్డికి కృతజ్ఞత లు తెలిపిన మా జీ ఎంపీపీ తుల శ్రీనివాస్**

**సోనాల, మార్చి 10, (ప్రజా జ్యోతి):** సోనాల మండల కేంద్రంలో ఎ న్నో ఏళ్లుగా నిరీక్షిస్తున్న ప్రధా న రోడ్డు పనులు ముగింపు ద శలో ఉన్నాయి. ఈ రోడ్డును మంజూరు చేసిన మంత్రి కోమ టిరెడ్డి వెంకటరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్. మంత్రి తుల శ్రీనివాస్ ని చూసి మా పాత మిత్రుడు అని ఆలింగ నం చేసుకొని నీకు ఇంకా ఏం కావాలి శ్రీను, నువు ఏది కావా లంటే అది ఇస్తాలి అని ఆప్యా యంగా పలకరించారు. ఈ సందర్భంగా తుల శ్రీనివాస్ సో నాల మండల కేంద్రానికి 75 లక్షలతో సెంట్రల్ లైటింగ్ ఏ ర్పాటు పై ప్రస్తావించడంతో వెంటనే ఈ ఎన్ సి మోహన్ నాయక్ కి మాట్లాడటం జరి గింది, త్వరలోనే పనులు కూ డా ప్రారంభిస్తామని తెలిపా రు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి గారికి, దీనికి సహకరించిన బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారికి కృతజ్ఞతలు తెలుపుతూ వారి సారథ్యంలో మరిన్ని అభివృద్ధి పనులు జరగనున్నాయని మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ తెలి పారు.





## నెడు మారుతి ఇన్ నిర్మల్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**ఖానాపూర్ మార్చ్ 10( ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెడమ బొజ్జుపటేల్ ఉదయం 9 గంటల 30 నిమిషాలకు ఉట్నూరు మండల కేంద్రంలోని పీఎంఆర్సి లో డిస్టిక్ లెవెల్ యూత్ ఫెస్టివల్ కార్యక్రమానికి గాను ముఖ్యఅతిథిగా హాజరవుతారు. అనంతరం ఉదయం 11 గంటలకు నిర్మల్ జిల్లా కేంద్రంలోని మారుతి ఇన్ లో నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశానికి హాజరవుతారు. అనంతరం నూతన మున్సిపాలిటీల చైర్మన్, వైస్ చైర్మన్ కౌన్సిలర్ల కు సన్మానం చేస్తారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లాలోని నాయకులు నూతన మున్సిపల్ కౌన్సిలర్లు చైర్మన్ వైస్ చైర్మన్లు పాల్గొనవలసిందిగా పిఆర్ఓ ఒక ప్రకటన తెలిపారు

# మళ్లీ ఐటీడీఏ ఏపీవోగా ఆత్రం భాస్కర్

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 10, (ప్రజా జ్యోతి):** సమగ్ర గిరిజన అభివృద్ధి సం స్థ (ఐటీడీఏ) ఉట్నూర్ అసి స్టెంట్ ప్రాజెక్ట్ అధికారిగా (ఏపి ఓ)గా మళ్లీ ఆత్రం భాస్కర్ ని యమితులయ్యారు. గతంలో ఏపీవోగా పని చేసిన భాస్కర్ గత పార్లమెంటు ఎన్నికల ముందు తన ఉపాధ్యాయ, ఏపిఓ ఉద్యోగానికి రాజీ నా మా చేసి ఎంపీ టికెట్టు కు కాం గ్రెస్ పార్టీ తరఫున ప్రయత్నం చేశారు. పార్టీ టికెట్ చివరి వ రకు ప్రయత్నం చేసినా లభిం చ లేదు. కాంగ్రెస్ పార్టీ టికెట్ లభించ కపోవడంతో ఆయన తిరిగి తన ఉపాధ్యాయ వృత్తి లో చేరారు.కాంగ్రెస్ పార్టీ తర ఫున ఎం పీ టిక్కెట్ లభించకపోవడం వల్ల తిరిగి తన ఉ పాధ్యాయ ఉద్యోగం లో చేరా రు.

**ఘణంగా సన్మానం**



ఉట్నూర్ ఐటీడిఏ కార్యాల యంలో నూతనంగా నియా మకం అయినా ఆదివాసీ పీ వీ టి జీ ఆత్రం భాస్కర్ ని మర్యాద పూర్వకంగా కలిసి భూపెల్లి.శ్రీధర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ మర్సకొల గౌతమ్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు మావల ఈ సందర్భంగా ఏపీ ఓ ఆత్రం.భాస్కర్ మావల మండలంలోని వాఘాపూర్, కొలంగూడా కొలం గిరిజను లకు కొంరంభీమ్ కాలనీ తోటి గిరిజనుల అభివృద్ధి కోసం తొడ్పడాలని విజ్ఞప్తి చేశారు